
నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డితో సంక్షేమసంఘం సభ్యులు

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

బాలానగర్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): రెడ్డి కులస్థుల సంక్షేమానికి బాలానగర్ రెడ్డి సంఘం కృషి చేయాలని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి సంఘం సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంఘం సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. సోమవారం బాలానగర్‌లోని ఓ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్‌తో పాటు సంఘం అధ్యక్షుడు దొంతిరి సోమిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వీరేందర్‌రెడ్డి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి ఆర్టీసీ బస్టాండు ఎంట్రెన్స్ వద్ద వేసిన అందమైన ముగ్గు, ముగ్గును తిలకిస్తున్న ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు

వినూత్న రీతిలో ఆర్టీసీ ఉద్యోగుల శుభాకాంక్షలు

బాలానగర్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): భోగి, సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకుని కూకట్‌పల్లి ఆర్టీసీ ఉద్యోగులు వినూత్న రీతిలో ప్రయాణికులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కూకట్‌పల్లి ఆర్టీసీ బస్టాండు డిప్యూటీ ఆర్ఎం, కూకట్‌పల్లి ఆర్టీసీ డిపో డీఎం ఎంట్రెన్సు వద్ద ఆర్టీసీ మహిళా ఉద్యోగి ఆకట్టుకునే రీతిలో అందమైన ముగ్గు వేసి ప్రయాణికులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ముగ్గు వేసి అందరిని ఆకట్టుకునేలా చేసిన ఆర్టీసీ మహిళా ఉద్యోగి గౌతమి, ఆమెకు సహకరించిన తోటి ఉద్యోగులను ఆర్టీసీ అధికారులు అభినందించారు.


విజేతలకు బహుమతులు అందచేస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

రంగారెడ్డినగర్‌లో రంగోళి పోటీలు

పేట్‌బషీరాబాద్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గిరినగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రంగోళి పోటీలను సోమవారం నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొని ముగ్గులను ప్రదర్శించి విజేతలైన మహిళలకు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు శివ, శ్రీనివాస్, గురువారెడ్డి, ప్రకాశ్, శ్యామ్, మాధవిరాణి, హేమలత, సుజాత పాల్గొన్నారు.


గోదాదేవి కల్యాణంలో భక్తులు

ఘనంగా గోదాదేవి కల్యాణ మహోత్సవం

పేట్‌బషీరాబాద్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో ఆదివారం గోదాదేవి కల్యాణం వైభవంగా నిర్వహించారు. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. ఎన్‌సీఎల్, గోదావరిహోమ్స్, పద్మానగర్ ఫేజ్-2, జగద్గిరిగుట్ట, హెచ్ఎంటీ కాలనీ, ఆదర్శనగర్ కాలనీ, టీఎస్ ఐఐసీకాలనీ, ఉషోదయకాలనీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన కల్యాణ మహోత్సవంలో భక్తులు పాల్గొని తిలకించారు. అనంతరం మొక్కులు తీర్చుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.


గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసునికి భక్తుల నీరాజనం


కేపీహెచ్‌బీ రమ్యగ్రౌండ్‌లో శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీఎత్తున భోగి మంటలు

కనులపండువగా

భోగి వేడుకలు

- తెల్లవారుజామునే భోగిమంటల సందడి
- ఇంటింటా రంగురంగుల ముగ్గులు
- గంగిరెద్దుల విన్యాసాలు..

హరిదాసుల దాసుల చప్పుళ్లు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 13 (ఆంధ్రజ్యోతి) : సర్దార్‌పటేల్‌నగర్‌లోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భోగి పండుగ పురస్కరించుకొని గోదాదేవి కల్యాణం నిర్వహించారు. అంతకు ముందు భగత్‌సింగ్‌నగర్ ఫేజ్-1లోని రాజరాజేశ్వరి ఆలయం నుంచి సర్దార్‌పటేల్‌నగర్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయం వరకు ఆండాల్ పూలమాల శోభయాత్ర కనుల పండువగా సాగింది. వేద పండితుల మంత్రోచ్చరణాల మధ్య స్వామివార్ల ఉత్సవ మూర్తులకు అర్చకులు కల్యాణం నిర్వహించారు. భక్తులు కనులారా వీక్షించి పరవశించిపోయారు. మధ్యాహ్నం అన్న సమారాధన చేశారు. కేపీహెచ్‌బీ, బాలాజీనగర్ డివిజన్ల పరిధిలో సోమవారం భోగి మంటలు వేశారు. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల రాకతో వీధులన్నీ కళకళలాడాయి. సంక్రాంతి సమయంలో ఊర్లలోనే హరిదాసులు వస్తుండేవారని, సిటీలో కూడా వారు రావడం సంతోషంగా ఉందని మలేషియన్ టౌన్‌షిప్‌కు చెందిన నివాసితులు ఆనందం వ్యక్తం చేశారు.

ఓల్డుబోయినపల్లి, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్ సమతానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం తెల్లవారు జామున బస్తీ వాసులంతా గుమిగూడి భోగిమంటలు వేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి నాగేశ్వర్‌రావు, ఉపాధ్యక్షులు రాంచందర్‌రావు, ఇంద్రారెడ్డి, సహాయక కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, రామకృష్ణ, మహిళా నాయకులు ప్రమీల, స్రవంతి, యువజన నాయకులు రాధాకృష్ణ, నితిన్, రాకేశ్, రాజమణి, సీత, మాధవి, రాకేశ్, రాజమణి, సీత, మాధవి, రంజిత్‌రెడ్డి, సంతోష్, బాలకృష్ణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): చిన్న పెద్ద తేడా లేకుండా ఇంట్లో ఉన్న పాత వస్తువులను దగ్ధం చేయడంతోనే మనలో ఎక్కడ లేని కొత్త ఉత్సాహం ఉరకలేస్తుంది. భోగభాగ్యాలతో విలసిల్లేలా కోరే పండుగే భోగి. పల్లెలతో సమానంగా పట్నంలోనూ జరుపుకుంటున్నారు. ఇంటింటా ముగ్గులతో పాటు చాల కాలనీల్లోని ప్రధాన కూడళ్లలో భోగిమంటలు కాలుస్తున్నారు. రేపటినుంచి సూరీడు ఉత్తరాయణంలోకి వస్తాడు. అందుకే కాంతి ప్రకాశవంతమౌతుంది. భోగి మంటలు కాల్చిన అనంతరం శుభ్రంగా స్నానాలు చేస్తారు. కొత్త బట్టలు.. కొత్త బియ్యంతో పాయసం చేసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. కొందరి ఇళ్లలో భోగి (రేగి)పళ్లు చిన్న పిల్లలకు పోసే ఆచారం ఉంది. కూకట్‌పల్లి, మూసాపేట పరిదిలోని పలు కాలనీల్లో పండుగను ఘనంగా నిర్వహించారు. ఉదయం 5గంటల నుంచే భోగి మంటలలో పాతవస్తువులను వేస్తూ సంబరాలు జరుపుకున్నారు.


భోగి మంటలు


కేపీహెచ్‌బీ విడోఫీక్‌లో ఏర్పాటు చేసిన భోగి మంట వద్ద చిన్నారులు


భోగి మంటలతో వేడుకలు జరుపుకుంటున్న సమతానగర్ వాసులు

బీసీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్ల కోసం..

రాజ్యాంగ సవరణ చేయాలి : ఆర్ కృష్ణయ్య

బర్కత్‌పుర, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ చేయాలని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. పదోన్నతుల్లో రిజర్వేషన్లను పొందుతున్న ఏ వర్గానికి విధించని క్రీమిలేయర్‌ను బీసీలకే విధించడం ఏమిటని.. దీన్ని తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాచిగూడ అభినందన గ్రాండ్ హోటల్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, బీసీ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాముని సుదర్శన్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన రాష్ట్ర సదస్సులో ఆర్. కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజ్యాంగాన్ని సవరించి బీసీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. బలమైన బీసీ ఉద్యమం చేపడితే కేంద్రం దిగివచ్చి పలు పథకాలను ప్రవేశపెడుతుందని సూచించారు. రిజర్వేషన్లు పెట్టింది పేదరిక నిర్మూలన కోసం కాదని సామాజిక అభివృద్ధి కోసమేనని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో బీసీ సంఘాల నేతలు, బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ నేతలు పాల్గొన్నారు.


బీసీ లెక్చరర్ల రాష్ట్ర సదస్సులో ప్రసంగిస్తున్న ఆర్.కృష్ణయ్య

భోగి రోజూ సొంతూర్లకు ప్రయాణం

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 13 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి ప్రాంతంలో నివాసం ఉంటున్న ఏపీ వాసులు భోగి పండుగ రాత్రి కూడా సొంతూర్లకు బయలుదేరి వెళ్లారు. దీంతో నిజాంపేట్ రోడ్డు, కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి ఆర్టీసీ బస్టాపులు రద్దీగా కనిపించాయి.

సంక్రాంతి, కనుమ విలేజ్‌లో చేసుకునేందుకు వెళ్తున్న ప్రయాణికులతో ఆర్టీసీ, ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల్లో సీట్లన్నీ నిండిపోయాయి. ఈనెల 11వ తేదీ నుంచే విద్యాసంస్థలకు సెలవులు ఇవ్వడంతో కుటుంబ సభ్యులను ముందుగా పంపించిన వారు సోమవారం డ్యూటీకి వెళ్లి సాయంత్రం ప్రయాణాలు పెట్టుకున్నారు. పెద్ద పండుగ అయిన మకర సంక్రాంతి సొంతూరిలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో జరుపుకునేందుకు ఆసక్తి కనబర్చారు. దీంతో ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, చిన్నపాటి వ్యాపారస్తులు కూడా రెండు రోజుల పాటు గ్రామాల్లో వేడుకల్లో పాల్గొనేందుకు బయలు దేరి వెళ్లారు. వైజాగ్, గుంటూరు, విజయవాడ, నెల్లూరు, రాయలసీమ జిల్లాలకు వెళ్లే బస్సులన్నీ ప్రయాణికులతో కిటకిటలాడాయి. గత నాలుగు రోజులతో పోలిస్తే భోగి రోజు మాత్రం ఎక్కువ మంది ముందస్తుగా రిజర్వేషన్ చేయించుకున్న వారే బస్టాపులకు వచ్చారు. కొందరు ఎప్పటిలాగే ప్లానింగ్ లేకుండా వచ్చిన వారి అవసరాన్ని ప్రైవేటు ట్రావెల్స్ క్యాష్ చేసుకున్నారు. నిత్యం రద్దీగా ఉండే బాలాజీనగర్ విజయదుర్గ టిఫిన్ సెంటర్, కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాపు, రమ్యగ్రౌండ్, వసంతనగర్ ఎన్టీఆర్ కూడలి, సర్దార్‌పటేల్‌నగర్ ప్రాంతాలు జన సంచారం లేక బోసిపోయాయి.


ఏపీలోని ఏలూరు జిల్లా ద్వారకా తిరుమలలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీర్వచనం తీసుకుంటున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు

ద్వారకా తిరుమలలో ఎమ్మెల్యే

హైదర్‌నగర్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లా ద్వారకా తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని వేద ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.


సగర సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

సగర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

హైదర్‌నగర్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట సగరసంఘం 2025 క్యాలెండర్‌ను సంఘం ప్రతినిధులతో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సోమవారం ఆవిష్కరించారు. జగద్గిరిగుట్ట సగర సంఘం నూతన అధ్యక్షుడిగా నాగరాల రామకృష్ణసాగర్, ప్రధాన కార్యదర్శిగా వేముల సుదర్శన్ సాగర్, కోశాధికారిగా సురాయపల్లి భీమయ్య సాగర్‌ను ఎమ్మెల్యే సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు



కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 13 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.11, వంకాయ రూ.23, బెండకాయ రూ.50, పచ్చిమిర్చి రూ.45, బజ్జిమిర్చి రూ.40, కాకరకాయ రూ.38, బీరకాయ రూ.51, క్యాబేజి రూ.13, బీన్స్ రూ.45, క్యారెట్ రూ.35, గోబిపువ్వు రూ.30, దొండకాయ రూ.41, చిక్కుడుకాయ రూ.47, గోరు చిక్కుడు రూ.28, బీట్‌రూట్ రూ.35, క్యాప్సికం రూ.50, ఆలుగడ్డ రూ.27, కీర రూ.27, దోసకాయ రూ.13, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.20, కంద రూ.65, ఉల్లిపొరక రూ.35, ఉల్లిగడ్డ రూ.35, మామిడికాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.38, ముల్లంగి రూ.5, చిలగడదుంప రూ.28, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగకాయలు రూ.10-12, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.200, అల్లం రూ.80, వెల్లుల్లి రూ.340, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.37, కరివేపాకు రూ.80, పర్వల్ రూ.55, పల్లికాయ రూ.65, లోబా రూ.30, ఆకాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

బీజేపీ మూసాపేట డివిజన్ అధ్యక్షుడిగా ఎర్రస్వామి

కూకట్‌పల్లి, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): మూసాపేట బీజేపీ డివిజన్ అధ్యక్షుడిగా ఎర్రస్వామి ఎన్నికయ్యారు. భారతీయ జనతా పార్టీ సంస్థగత ఎన్నికల్లో భాగంగా మూసాపేట డివిజన్ అధ్యక్షుడిగా కనికంటూ ఎర్రస్వామి, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా శైలేశ్‌కుమార్‌ను ఎన్నుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తల్లోజు ఆచారి ఒక ప్రకటనలో తెలిపారు.


గోదారంగనాథస్వామి కల్యాణంలో పాల్గొన్న భక్తులు


ఆండాల్ శోభయాత్ర ప్రారంభంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు


గోదారంగనాథస్వామి కల్యాణ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్‌తో కాంగ్రెస్ నాయకులు

వైభవంగా గోదారంగనాథస్వామి కల్యాణం

కూకట్‌పల్లి, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): గోదారంగనాథస్వామి కల్యాణం అంగరంగవైభవంగా నిర్వహించినట్లు ప్రశాంత్‌నగర్ శ్రీప్రసన్న వెంకటేశ్వర ఆలయ చైర్మన్ బీడి రామారావు తెలిపారు. కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్ ప్రసన్న వేంకటేశ్వరదేవాలయంలో అర్చకులు పృథ్వీకృష్ణ, స్థానాచార్యులు కృష్ణమాచార్యులు గోదాదేవి రంగనాథస్వామి కల్యాణం నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక అలకంరణ చేశారు. పుణ్యాహవచనం, జిలకర్ర బెల్లం, కన్యాదానం మంగళవాయిద్యాలతో కన్నుల పండవగా స్వామివారి కల్యాణం నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాలు గత నెల రోజులుగా దేవాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించామని గోదారంగనాథస్వామి కల్యాణంతో ధనుర్మాస ఉత్సవాలు ముగిసినట్లు తెలిపారు. ఫిబ్రవరి 4 నుంచి 9 వరకు ప్రశాంత్‌నగర్ శ్రీ ప్రసన్నవెంకటేశ్వరాలయంలో బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. గోదాదేవి రంగనాథస్వామి కల్యాణంలో బీడీ రామారావు దంపతులతో పాటు కాలనీకి చెందిన పలువురు భక్తులు పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సతీమణి లక్ష్మిబాయి, కార్పొరేటర్ రోజాదేవి

సీతారామచంద్రస్వామి ఆలయంలో..

హైదర్‌నగర్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి గ్రామం శ్రీపట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా భోగి పండుగను పురస్కరించుకుని గోదాదేవి అమ్మవారి కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సతీమణి లక్ష్మిబాయి, కార్పొరేటర్ రోజాదేవి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

హరిహరాక్షేత్రంలో ..

ఫతేనగర్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ భరత్‌నగర్ కాలనీ హరిహరాక్షేత్రంలో గోదారంగనాథస్వామి కల్యాణ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్, కాంగ్రెస్ నాయకులు వేడుకల్లో పాల్గొని, స్వామి వారికి కానులకు సమర్పించారు. ఆలయ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నాగిరెడ్డి, ఆలయ అర్చకుడు కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం పూజలకు హాజరైన బండి రమేష్, భక్తులకు నిర్వాహకులు పట్టు వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేణు, రమేష్, సంతోష్, రాజు పటేల్, బాల నర్సింహ్మ, కిట్టు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.


ప్రశాంత్‌నగర్ శ్రీప్రసన్న వేంకటేశ్వరాలయంలో గోదారంగనాథస్వామి కల్యాణం నిర్వహిస్తున్న ప్రధాన అర్చకుడు పృథ్వీకృష్ణతో అర్చకులు

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
హరిబాబు : 99854 11086

కనులపండువగా గోదాదేవి కల్యాణం

భెల్‌కాలనీ, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం పలు ఆలయాల్లో గోదా రంగనాధస్వామి దివ్య మంగళకల్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. టౌన్‌షిప్‌లో గల వెంకటేశ్వరస్వామి దేవాలయంలోని దశావతార మండపంలో, ఎంఐజీకాలనీలోని రామాలయంలో, మురళీకృష్ణ స్వామి ఆలయాల్లో గోదాకల్యాణం కన్నుల పండువగా జరిగింది. వేద పండితులు గోదా అమ్మవారి ఉత్సవ విగ్రహాలను పుష్పాలతో అలంకరించి శాస్త్రోత్తంగా కల్యాణ మహోత్సవాన్ని జరిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు జరగగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

క్యాలెండర్ ఆవిష్కరణ

హైదర్‌నగర్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట సగర సంఘం 2025 క్యాలెండర్‌ను సంఘం ప్రతినిధులతో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సోమవారం ఆవిష్కరించారు. జగద్గిరిగుట్ట సగర సంఘం నూతన అధ్యక్షుడిగా నాగరాల రామకృష్ణసాగర్, ప్రధాన కార్యదర్శిగా వేముల సుదర్శన్ సాగర్, కోశాధికారిగా సురాయపల్లి బీమయ్య సాగర్‌ను ఎమ్మెల్యే సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

బీసీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలి

- ఎంపీ ఆర్.కృష్ణయ్య

బర్కత్‌పుర, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ చేయాలని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. పదోన్నతుల్లో రిజర్వేషన్లను పొందుతున్న ఏ వర్గానికి విధించని క్రిమి లేయర్‌ను బీసీలకే విధించడం ఏమిటని.. దీన్ని తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాచిగూడ అభినందన గ్రాండ్ హోటల్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, బీసీ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాముని సుదర్శన్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన రాష్ట్ర సదస్సులో ఆర్.కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని సవరించి బీసీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బలమైన బీసీ ఉద్యమం చేపడితే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి పలు పథకాలను ప్రవేశపెడుతుందని సూచించారు. రిజర్వేషన్లు పెట్టింది పేదరిక నిర్మూలన కోసం కాదని సామాజిక అభివృద్ధి కోసమేనని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

స్కూటీని ఢీకొట్టిన కారు.. మహిళకు గాయాలు

రాయదుర్గం, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): మణికొండ తానేషానగర్‌లో ద్విచక్రవాహనంపై వెళ్తున్న మహిళను రాంగ్‌రూట్‌లో వేగంగా వచ్చిన కారు ఢీకొట్టడంతో మహిళ తీవ్ర గాయాలకు గురైంది. వివరాల్లోకి వెళితే.. మణికొండ తానేషానగర్‌లో ఓ వ్యక్తి యూటర్న్ వద్ద కారును మలుపు తీసుకుంటుండగా అదుపు తప్పి అటుగా వచ్చిన స్కూటీని ఢీకొట్టింది. ఈ ఘటనలో స్కూటీపై వెళ్తున్న మహిళ తీవ్రంగా గాయపడింది. కారు డ్రైవ్ చేస్తున్న వ్యక్తి, స్థానికులు ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా, ఈ ఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని రాయదుర్గం పోలీసులు తెలిపారు. ప్రమాద దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.





శేరిలింగంపల్లి, మియాపూర్, గచ్చిబౌలిలో భోగి మంటలు



అంబరాన్నంటిన భోగి సంబురాలు

- భోగి మంటలతో ఉత్సవాల నిర్వహణ
- పతంగులను ఎగురవేసిన చిన్నారులు
- పలు ప్రాంతాల్లో వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

శేరిలింగంపల్లి జోన్‌బృందం, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టేవిధంగా నగరు శివారు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో సోమవారం భోగి సంబరాలు జరిగాయి. మియాపూర్, మదీనగూడ, హఫీజ్‌పేట, కొండాపూర్, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, శేరిలింగంపల్లి ప్రాంతాల్లో కాలనీలు, బస్తీలు, అపార్ట్‌మెంట్‌లు, రహదారుల చౌరస్తాల్లో భోగి పండుగ సందర్భంగా తెల్లవారు జాము నుంచే భోగిమంటలు వేసి వాటిచుట్టు తిరుగుతు ఆట, పాటతో గడిపారు. బంధువులు, స్నేహితులతో కలిసి చిన్నపెద్ద తేడా లేకుండా భోగిమంటలు వేశారు.



భోగి సంబురాల్లో మనవరాలు, మనవడితో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



భోగి మంటలు వేస్తున్న ఓ కాలనీవాసులు



ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న గుల్‌మొహర్ పార్కు కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు ఖాసీం

ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గాంధీ కుటుంబ సభ్యులతో కలిసి భోగిమంటలు వేశారు. అదేవిధంగా కార్పొరేటర్లు ఆయా డివిజన్లలో స్థానికులతో కలిసి భోగిమంటలను వెలిగించారు. ఉదయం నుంచి చిన్నారులు, యువతి, యువకులు పెద్దసంఖ్యలో అపార్ట్‌మెంట్‌లు, కాలనీ ఖాళీ ప్రదేశాల్లో గాలిపటాలు ఎగురవేశారు. ఒకరిని మించి మరోకరు రంగురంగుల గాలిపటాలు ఎగరవేశారు. గృహిణిలు ఇళ్ల ముందు ముగ్గులువేసి రంగులు అద్దారు. కలర్‌షాపులు, గాలిపటాల దుకాణాలు కొనుగోలు దారులతో కిటకిటలాడాయి. మరోపక్క ఇళ్లలో ఉదయం ఇళ్లముందు రేగుపండ్లు, కాయకూరలు, గొబ్బెమ్మలతో సర్వాంగ సుందరంగా ఏర్పాటు చేశారు.

భోగి సంబురాల్లో ఎమ్మెల్యే గాంధీ..

హైదర్‌నగర్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. భోగి పండుగ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో కలిసి భోగిమంటలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణాయనం నుంచి ఉత్తరాయణం ప్రారంభం కానుండటంతో కాలంతో వచ్చే మార్పులను ఆహ్వానించడానికి సిద్ధంగా ఉండాలని బోధించే పండుగ భోగి అన్నారు. అందరూ ఆనందోత్సాహాల మధ్య పండుగ జరుపుకోవాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ కుటుంబ సభ్యులు, మనవరాలు అన్య, మనవడు ఆర్యవీర్ తదితరులు పాల్గొన్నారు.

గుల్‌మొహర్ పార్కు కాలనీలో..

గచ్చిబౌలి, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి గుల్‌మొహర్ పార్కు కాలనీలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు ఖాసీం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ముగ్గులు వేశారు. వారిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి కాలనీ అధ్యక్షుడు ఖాసీం బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా కాలనీ వాసులకు ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



చిన్నారులకు పతంగులను పంపిణీ చేస్తున్న సత్యసాయి సేవాసమితి సభ్యులు



రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్త

చెత్తను ఎవరు తొలగిస్తారు?

షాపూర్‌నగర్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): రోడ్డుకి ఇరువైపులా చెత్త, మొరం వేయడంతో రోడ్డు సగం కుంచించుకుపోయింది. హెచ్ఏఎల్ కాలనీ నుంచి, నెహ్రూనగర్ వెళ్లే ఏడవ రోడ్డు దుస్థితి ఇది. హెచ్ఏఎల్ కాలనీ గాజులరామారం డివిజన్‌కి వస్తుంది. నెహ్రూనగర్ సూరారం డివిజన్ పరిధిలోకి వస్తుంది. అయితే రెండు కాలనీలను కలిపే 40 ఫీట్ రోడ్డులో స్మశానం ఉంది. దీని కాంపౌండ్ వాల్‌కి ఆనించి కొందరు ట్రాక్టర్ డ్రైవర్లు, స్థానికులు చెత్త, మొరం వేయడంతో రోడ్డుకు ఇరువైపులా చెత్తపేరుకుపోయి అస్తవ్యస్తంగా మారింది. రెండు డివిజన్ల కార్పొరేటర్లు పట్టించుకోపోవడంతో రోడ్డు కుంచించుకుపోయి పరిస్థితి ఇలా తయారైంది. జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి చెత్తను తొలగించి, ప్రజలు మళ్లీ చెత్తవేయకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

బంతి ఇంట్లో పడిందని ప్రశ్నిస్తే చితకబాదారు

గాజులరామారం, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): క్రికెట్ బంతి ఇంట్లో పడిందని ప్రశ్నించి వ్యక్తిని చితకబాదిన సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రకు చెందిన సంతోష్ గత మూడు సంవత్సరాల క్రితం నగరానికి వలస వచ్చి సూరారం కాలనీలోని నివాసం ఉంటూ పెయింటింగ్ పని చేసుకుంటున్నాడు. అయితే ఈనెల 11న సూరారంలోని రాంలీల మైదానంలో క్రికెట్ బంతితో స్థానికులు లలిత్, అమల్, లోకేష్‌లు ఆడుతుండగా బంతి మైదానం పక్కనే ఉన్న సంతోష్ ఇంట్లో పడింది. బంతి ఇంట్లో పడటం గురించి సంతోష్ వారిపై గొడవ పడగా, ఆగ్రహించిన యువకులు పక్కనే ఉన్న పెయింటింగ్ మిషన్‌తో సంతోష్ తలపై బలంగా కొట్టారు. దీంతో బాధితుడు సూరారం పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేయగా, ముగ్గురు యువకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే 11వ తేదీన ఫిర్యాదు చేయగా పోలీసులు పట్టించుకోవడంలేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

హోటళ్లలో రాయదుర్గం పోలీసుల తనిఖీలు

రాయదుర్గం, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు హోటల్స్‌లో రాయదుర్గం పోలీసులు సోమవారం మధ్యాహ్నం సోదాలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కొంతమంది హోటల్స్‌లో మకాం వేసి జూదం ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అయితే పోలీసులకు ఆ హోటల్స్‌లో ఎలాంటి ఆధారాలు లభించలేదు. ఈ సందర్భంగా సీఐ వెంకన్న మాట్లాడుతూ.. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కూరగాయల సాగుకు 50శాతం సబ్సిడీ!

- రైతులను ప్రోత్సహించే దిశగా సర్కారు కీలక నిర్ణయం
- సొర, బీర తదితర తీగజాతుల ఉత్పత్తికి శాశ్వత పందిళ్లు
- ఎకరానికి రూ.3లక్షల ఖర్చు.. సగం సర్కారే భరిస్తుంది
- ప్రయోగాత్మకంగా నిజామాబాద్ జిల్లాలో అమలు
- బోధన్ నియోజకవర్గంలో 360 మంది దరఖాస్తు

హైదరాబాద్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): కూరగాయల సాగు దిశగా ఆలోచిస్తున్న రైతులకు ఇది శుభవార్తే! కూరగాయల సాగు విస్తీర్ణం పెంపు, నాణ్యమైన తీగజాతి కూరగాయల ఉత్పత్తి, తద్వారా రైతులు స్వయం సమృద్ధి సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కూరగాయలు సాగు చేసే రైతులకు వారి క్షేత్రాల్లో శాశ్వత పందిళ్ల, సాగు పరంగా మౌలిక సదుపాయాల కల్పనకు 50శాతం సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించింది. ఇందుకు వ్యవసాయ మార్కెట్ కమిటీ నిధులను వినియోగించాలని సంకల్పించింది. ఈ పథకాన్ని ప్రయోగాత్మకంగా నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలో అమలు చేయాలని నిర్ణయించింది. పథకంపై అక్కడి రైతులూ ఆసక్తి చూపుతున్నారు. ఇప్పటికే 360 దరఖాస్తులొచ్చాయి. వీరికి బోధన్ మార్కెట్ కమిటీ నుంచి సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించారు. సాధారణంగా వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాలపై మార్కెటింగ్‌శాఖ ఒక శాతం మార్కెట్ సెస్ వసూలు చేస్తుంది. ఈ నిధులను ఎక్కడికక్కడ మార్కెట్ కమిటీలు వసూలు చేస్తాయి. వీటితో ఆయా మార్కెట్ పరిధిలో బహిరంగ ప్లాట్‌ఫామ్‌లు, కవర్ షెడ్లు, గోదాములు, అంతర్గత సీసీరోడ్లు, రైతులకు విశ్రాంతి భవనాలు, మరుగుదొడ్లు నిర్మిస్తుంటారు. నీరు, విద్యుత్తు సౌకర్యాలు కల్పిస్తుంటారు. రాష్ట్రవ్యాప్తంగా 192 వ్యవసాయ మార్కెట్ కమిటీలు, 87 సబ్ మార్కెట్ యార్డులు ఉన్నాయి. మార్కెట్ సెస్ ద్వారా వచ్చే ఆదాయంలో కొంత భాగాన్ని కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రక్రియలో ముందుగా తీగజాతి కూరగాయల ఉత్పత్తికి ప్రాధాన్యం ఇస్తున్నారు. కాకర, బీర, దొండ, సొర, చిక్కుడు తదితర కూరగాయల సాగు కోసం శాశ్వత పందిళ్ల ఏర్పాటుకు ఎకరాకు రూ.3లక్షల దాకా ఖర్చవుతుందని అంచనా వేశారు. ఈ పందిళ్లు ఏర్పాటు చేసుకుంటే 50శాతం సబ్సిడీ ఇస్తారు. నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలో ఈ పథకాన్ని చేపట్టేందుకు స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి. సుదర్శన్‌రెడ్డి ముందుకొచ్చారు. నియోజకవర్గంలో క్షేత్ర పర్యటనలు చేసి రైతులతో ఆయన సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ పథకం నిర్వహణపై సుదర్శన్‌రెడ్డి స్పందించారు. శాశ్వత పందిళ్లు వేసి కూరగాయలు సాగుచేస్తే ఉత్పత్తి, నాణ్యత పెరుగుతుందని పేర్కొన్నారు.


డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హామీ
- త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తానని వెల్లడి

పేట్‌బషీరాబాద్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. సోమవారం జీడిమెట్ల డివిజన్‌లోని పేట్‌బషీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిజాంపేట్ కార్పొరేషన్, బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్దిదారులు ఎమ్మెల్యేను కలిసి అక్కడ నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్‌లోని అన్ని ప్రాంతాల్లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయాల్లో ఉన్న సమస్యలను అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి త్వరలోని పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ డబుల్‌బెడ్ ఇళ్ల లబ్దిదారులు, నాయకులు పాల్గొన్నారు.

మరో కార్యక్రమంలో..

పేట్‌బషీరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో లక్ష్మీ లివింగ్ గ్రూపు అండ్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ సంపత్‌గౌడ్, సభ్యులు కరుణాకర్‌రెడ్డి, భిక్షపతిగౌడ్, విజయ్‌కుమార్, బాపిరెడ్డి, డీఆర్‌కే.మూర్తి, సతీష్ చక్రవర్తి, వంశీధర్ పాల్గొన్నారు. అదేవిధంగా గాజులరామారం డివిజన్‌లోని కైలాస్‌హిల్స్‌లో 30లక్షలతో నూతనంగా నిర్మించిన పార్కును అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరుషా శ్రీనివాస్ యాదవ్, విజయ్‌రామిరెడ్డి, బాలరాజు, కమలాకర్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను కలిసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వాసులు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

రంగారెడ్డినగర్‌లో రంగోళి పోటీలు

పేట్‌బషీరాబాద్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గిరినగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రంగోళి పోటీలను సోమవారం నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొని ముగ్గులను ప్రదర్శించి విజేతలైన మహిళలకు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు శివ, శ్రీనివాస్, గురువారెడ్డి, ప్రకాశ్, శ్యామ్, మాధవిరాణి, హేమలత, సుజాత పాల్గొన్నారు.




మాదాపూర్, కొండాపూర్, రాయదుర్గం, గచ్చిబౌలి ప్రాంతాల్లో నిర్మానుష్యంగా మారిన ఫ్లైఓవర్లు, రహదారులు



ఐటీ కారిడార్‌లో.. నిర్మానుష్యంగా రహదారులు

- సంక్రాంతికి సొంత ఊళ్లకు వెళ్లిన ప్రజలు
- తగ్గిన పొల్యూషన్.. కనిపించని ట్రాఫిక్ జామ్‌లు

రాయదుర్గం, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చి ఉద్యోగ, ఉపాధి కోసం నివాసం ఉండే వారు ఎక్కువగా ఉంటారు. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ఎక్కువగా నివాసం ఉంటారు. సంక్రాంతి వేడుకలను తమ సొంతూళ్లలో నిర్వహించుకునేందుకు వారంతా తరలివెళ్లారు. దీంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఐటీ కారిడార్లో నిత్యం రద్దీగా ఉండే రహదారులు సోమవారం నిర్మానుష్యంగా కనిపించాయి.





క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డితో సంక్షేమ సంఘం సభ్యులు

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

బాలానగర్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): రెడ్డి కులస్థుల సంక్షేమానికి బాలానగర్ రెడ్డి సంఘం కృషి చేయాలని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి సంఘం సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంఘం సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. సోమవారం బాలానగర్‌లోని ఓ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్‌తో పాటు సంఘం అధ్యక్షుడు దొంతిరి సోమిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వీరేందర్‌రెడ్డి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | హరిబాబు : 99854 11086


ఆదర్శనగర్‌లో భోగిమంటలు


ఫస్ట్‌ఎవెన్యూకాలనీలో భోగిమంటలు


దేవేందర్‌నగర్‌లో భోగిమంటలు


చింతల్ మాణిక్యనగర్‌లో భోగి మంటలు

అంబరాన్నంటిన భోగి సంబురాలు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలుబస్తీలు, కాలనీలలో సోమవారం భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజామునే ఇళ్ల ముంగిట ముగ్గులు వేసి, గొబ్బెమ్మలను పెట్టి సంక్రాంతి లక్ష్మికి స్వాగతం పలికి, భోగి మంటలు వేశారు.

- జోన్ బృందం


ఎన్‌సీఎల్ నార్త్‌కాలనీలో భోగిమంటలు


ఎమ్మెల్యేను కలిసిన డబుల్ బెడ్‌రూమ్ వాసులు

డబుల్ బెడ్‌రూమ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి

పేట్‌బషీరాబాద్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): డబుల్ బెడ్ రూమ్‌ల సముదాయంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. సోమవారం జీడిమెట్ల డివిజన్‌లోని పేట్‌బషీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిజాంపేట్ కార్పొరేషన్, బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు ఎమ్మెల్యేను కలిసి అక్కడ నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్‌లోని అన్ని ప్రాంతాల్లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయాల్లో ఉన్న సమస్యలను అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి త్వరలోని పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ డబుల్‌బెడ్ ఇళ్ల లబ్ధిదారులు, నాయకులు పాల్గొన్నారు.

మరో కార్యక్రమంలో..

పేట్‌బషీరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో లక్ష్మీ లివింగ్ గ్రూపు అండ్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ సంపత్‌గౌడ్, సభ్యులు కరుణాకర్‌రెడ్డి, భిక్షపతిగౌడ్, విజయ్‌కుమార్, బాపిరెడ్డి, డీఆర్‌కే.మూర్తి, సతీష్ చక్రవర్తి, వంశీధర్ పాల్గొన్నారు.


కైలాస్‌హిల్స్‌లో పార్కును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

అదేవిధంగా గాజులరామారం డివిజన్‌లోని కైలాస్‌హిల్స్‌లో 30లక్షలతో నూతనంగా నిర్మించిన పార్కును అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరుషా శ్రీనివాస్ యాదవ్, విజయ్‌రామిరెడ్డి, బాలరాజు, కమలాకర్ పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందచేస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

రంగారెడ్డినగర్‌లో రంగోళి పోటీలు

పేట్‌బషీరాబాద్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గిరినగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రంగోళి పోటీలను సోమవారం నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొని ముగ్గులను ప్రదర్శించి విజేతలైన మహిళలకు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు శివ, శ్రీనివాస్, గురువారెడ్డి, ప్రకాశ్, శ్యామ్, మాధవిరాణి, హేమలత, సుజాత పాల్గొన్నారు.


రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్త

చెత్తను ఎవరు తొలగిస్తారు?

షాపూర్‌నగర్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): రోడ్డుకి ఇరువైపులా చెత్త, మొరం పోయడంతో రోడ్డు సగం కుంచించుకుపోయింది. హెచ్ఏఎల్ కాలనీ నుంచి, నెహ్రూనగర్ వెళ్లే ఏడవ రోడ్డు దుస్థితి ఇది. హెచ్ఏఎల్ కాలనీ గాజులరామారం డివిజన్‌కి వస్తుంది. నెహ్రూనగర్ సూరారం డివిజన్ పరిధిలోకి వస్తుంది. అయితే రెండు కాలనీలను కలిపే 40 ఫీట్ రోడ్డులో శ్మశానం ఉంది. దీని కాంపౌండ్ వాల్‌కి ఆనించి కొందరు ట్రాక్టర్ డ్రైవర్లు, స్థానికులు చెత్త, మొరం పోయడంతో రోడ్డుకు ఇరువైపులా చెత్తపేరుకుపోయి అస్తవ్యస్తంగా మారింది. రెండు డివిజన్ల కార్పొరేటర్లు పట్టించుకోపోవడంతో రోడ్డు కుంచించుకుపోయి పరిస్థితి ఇలా తయారైంది. జీహెచ్ఎంసీ అధికారులు చెత్తను తొలగించి, చెత్తవేయకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

బంతి ఇంట్లో పడిందని ప్రశ్నిస్తే.. చితకబాదారు

గాజులరామారం, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): క్రికెట్ బంతి ఇంట్లో పడిందని ప్రశ్నించి వ్యక్తిని చితకబాదిన సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రకు చెందిన సంతోష్ మూడు సంవత్సరాల క్రితం నగరానికి వలస వచ్చి సూరారం కాలనీలోని నివాసం ఉంటూ పెయింటింగ్ పని చేసుకుంటున్నాడు. అయితే ఈనెల 11న సూరారంలోని రాంలీల మైదానంలో క్రికెట్ బంతితో స్థానికులు లలిత్, అమల్, లోకేష్‌లు ఆడుతుండగా బంతి మైదానం పక్కనే ఉన్న సంతోష్ ఇంట్లో పడింది. బంతి ఇంట్లో పడటం గురించి సంతోష్ వారిపై గొడవ పడగా, ఆగ్రహించిన యువకులు పక్కనే ఉన్న పెయింటింగ్ మిషన్‌తో సంతోష్ తలపై బలంగా కొట్టారు. దీంతో బాధితుడు సూరారం పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేయగా, ముగ్గురు యువకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే 11వ తేదీన ఫిర్యాదు చేయగా పోలీసులు పట్టించుకోవడంలేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.


గోదాదేవి కళ్యాణంలో భక్తులు

ఘనంగా గోదాదేవి కల్యాణం

పేట్‌బషీరాబాద్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో ఆదివారం గోదాదేవి కల్యాణం వైభవంగా నిర్వహించారు. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. ఎన్‌సీఎల్, గోదావరిహోమ్స్, పద్మానగర్ ఫేజ్-2, జగద్గిరిగుట్ట, హెచ్ఎంటీ కాలనీ, ఆదర్శనగర్ కాలనీ, టీఎస్ఐఐసీకాలనీ, ఉషోదయకాలనీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన కల్యాణ మహోత్సవంలో భక్తులు పాల్గొని తిలకించారు. అనంతరం మొక్కులు తీర్చుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



సీతారాముల కల్యాణం

గాజులరామారం డివిజన్ బాలయ్యబస్తీలో సీతారాముల కల్యాణం ఘనంగా జరిగింది. ఊరేగింపులో భక్తులు పాల్గొన్నారు.

- గాజులరామారం(ఆంధ్రజ్యోతి)



సన్మానం

పండుగను పురస్కరించుకుని రంగారెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ బి.విజయ్‌శేఖర్‌గౌడ్‌ను ఆయన కార్యాలయంలో డివిజన్ నాయకులు కలిసి సన్మానించారు.

- పేట్‌బషీరాబాద్(ఆంధ్రజ్యోతి)



బోసిపోయిన రోడ్లు

పండుగ సందర్భంగా సోమవారం రోడ్లు వాహనదారులు లేక బోసిపోయాయి. నిత్యం రద్దీగా ఉండే జాతీయ రహదారి 44, షాపూర్‌నగర్ చౌరస్తా, కుత్బుల్లాపూర్ మున్సిపల్ చౌరస్తా, ఐడీపీఎల్ తదితర ప్రాంతాల్లో జనం లేక వెలవెలబోయాయి.

- పేట్‌బషీరాబాద్(ఆంధ్రజ్యోతి)

పతంగులు ఎగురవేస్తున్న యువత

సంక్రాంతి పండుగ సందర్భంగా గాజులరామారం కైసర్‌నగర్‌లో ఉత్సాహంగా పతంగులను ఎగురవేస్తున్న యువత.

- గాజులరామారం (ఆంధ్రజ్యోతి)



లైన్‌మన్ల చేతివాటం

- లీకేజీల మరమ్మతులో నిర్లక్ష్యం
- వృథాగా పోతున్న తాగునీరు
- కాలనీల అసోసియేషన్లు చెప్పిందే వేదం
- ముడుపులతో సరిపెట్టుకొంటున్న లైన్‌మన్లు


షాపూర్‌నగర్ జలమండలి కార్యాలయం


గాజులరామారం ప్రధాన రహదారిలో ఖాజా పాన్‌షాప్ వద్ద లీకేజీతో వృథాగా పోతున్ననీరు

షాపూర్‌నగర్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): జలమండలి అధికారులు నీటిని సక్రమంగా సరఫరా చేయడంలో చేతివాటం ప్రదర్శిస్తున్నారు. రెండు రోజులకు, మూడురోజులకు ఒకసారి నీరు సరఫరా చేస్తున్నామని అధికారులు చెబుతున్నా ఆ దిశగా రావడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. కార్యాలయాల్లో కూర్చునే అధికారులు లైన్‌మన్లు తాగునీరు సక్రమంగా సరఫరా చేస్తున్నారని భావిస్తున్నా, వారుమాత్రం ఇష్టానుసారంగా సరఫరా చేస్తున్నారని కాలనీలు, బస్తీలవారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. షాపూర్‌నగర్ జలమండలి కార్యాలయంలో జరుగుతున్న తంతు ఇది. సూరారం, గాజులరామారం డివిజన్లలోని హెచ్ఏఎల్ ఈస్ట్‌కాలనీ, ఆదర్శనగర్, నెహ్రూనగర్, మార్కండేయనగర్, సంజయ్‌గాంధీనగర్, శారదాకాలనీ, తదితర కాలనీలు, బస్తీల్లో తాగునీటికై ప్రజలు నానా తంటాలు పడుతున్నారు. ఈ విషయంపై గత నెల మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ ప్రజావాణిలో జలమండలి అధికారులను నిలదీయడం జరిగింది.

లీకేజీలను అరికట్టడంలో నిర్లక్ష్యం

సరిపడ నీరు రాక ప్రజలు తల్లడిల్లుతుంటే, పలు ప్రాంతాల్లో లీకేజీల కారణంగా నీరు వృథాగా పోతోంది. మ్యాన్‌హోళ్ల లీకేజీ కారణంగా నీరు సరఫరా చేసినంత సేపు తాగునీరు వృథా అవుతుంది. దీనిని అధికారులు, సిబ్బంది దృష్టికి తీసుకెళ్ళినా పట్టిపట్టనట్లు వదిలేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వృథాగా పోతున్న నీటిని కట్టడిచేసి నీటి సమస్య లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

నీటిని సక్రమంగా సరఫరా చేయాల్సిన లైన్‌మన్లు కాలనీలు, బస్తీల అధ్యక్షులు, మెంబర్స్ చెప్పినట్లు వ్యవహరిస్తున్నారు. గాజులరామారం డివిజన్ హెచ్ఏఎల్ ఈస్ట్ కాలనీ ఏడవ రోడ్డు ఎత్తులో ఉండటంతో నీటి సరఫరా సక్రమంగా జరగక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఈ విషయంపై స్థానికులు లైన్‌మన్లకు ఫోన్‌చేసినా ఫోన్ లిఫ్ట్ చేయడంలేదు. అధికారులూ పట్టించుకోపోవడంతో వచ్చిరాని నీటితోనే సరిపెట్టుకోవాల్సి వస్తుందని మండిపడుతున్నారు. కాంట్రాక్ట్ బేసిక్ కింద పని చేసే లైన్‌మన్లకు కాలనీలవారు డబ్బులు ముట్టజెప్పి వారి కనుసన్నల్లో పనిచేసేవిధంగా మార్చుకొన్నారు.

కఠిన చర్యలు తీసుకొంటాం

కాలనీలు, బస్తీల్లో నీటి సరఫరా సక్రమంగానే ఇస్తున్నాం. లీకేజీలకు మరమ్మతులు చేస్తున్నాం. మా దృష్టికి రానివి ఏమైనా ఉంటే ప్రజలు తెలియజేస్తే తక్షణమే మరమ్మతులు చేయడానికి కృషిచేస్తాం. కొన్ని కాలనీల్లో రోజుమార్చి రోజు; మరికొన్నింటికి మూడురోజులకు ఒకసారి నీటిని గంటన్నర సేపు సరఫరా చేస్తున్నాం. లైన్‌మన్లు అక్రమాలకు పాల్పడితే విధుల నుంచి తప్పించేందుకు కూడా వెనకాడబోమన్నారు.

- రవి, షాపూర్‌నగర్ జలమండలి డీజీఎం

హోటళ్లలో రాయదుర్గం పోలీసుల తనిఖీలు

రాయదుర్గం, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు హోటల్స్‌లో రాయదుర్గం పోలీసులు సోమవారం మధ్యాహ్నం సోదాలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కొంతమంది హోటల్స్‌లో మకాం వేసి జూదం ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అయితే పోలీసులకు ఆ హోటల్స్‌లో ఎలాంటి ఆధారాలు లభించలేదు. ఈ సందర్భంగా సీఐ వెంకన్న మాట్లాడుతూ.. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

స్కూటీని ఢీకొట్టిన కారు.. మహిళకు గాయాలు

రాయదుర్గం, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): మణికొండ తానేషానగర్‌లో ద్విచక్రవాహనంపై వెళ్తున్న మహిళను రాంగ్‌రూట్‌లో వేగంగా వచ్చిన కారు ఢీకొట్టడంతో మహిళ తీవ్ర గాయాలకు గురైంది. వివరాల్లోకి వెళితే.. మణికొండ తానేషానగర్‌లో ఓ వ్యక్తి యూటర్న్ వద్ద కారును మలుపు తీసుకుంటుండగా అదుపు తప్పి అటుగా వచ్చిన స్కూటీని ఢీకొట్టింది. ఈ ఘటనలో స్కూటీపై వెళ్తున్న మహిళ తీవ్రంగా గాయపడింది. కారు డ్రైవ్ చేస్తున్న వ్యక్తి, స్థానికులు ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా, ఈ ఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని రాయదుర్గం పోలీసులు తెలిపారు. ప్రమాద దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

బీసీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్ల కోసం.. రాజ్యాంగ సవరణ చేయాలి : ఆర్ కృష్ణయ్య

బర్కత్‌పుర, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ చేయాలని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. పదోన్నతుల్లో రిజర్వేషన్లను పొందుతున్న ఏ వర్గానికి విధించని క్రీమిలేయర్‌ను బీసీలకే విధించడం ఏమిటని.. దీన్ని తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాచిగూడ అభినందన గ్రాండ్ హోటల్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, బీసీ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాముని సుదర్శన్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన రాష్ట్ర సదస్సులో ఆర్. కృష్ణయ్య పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజ్యాంగాన్ని సవరించి బీసీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. బలమైన బీసీ ఉద్యమం చేపడితే కేంద్రం దిగివచ్చి పలు పథకాలను ప్రవేశపెడుతుందని సూచించారు. రిజర్వేషన్లు పెట్టింది పేదరిక నిర్మూలన కోసం కాదని సామాజిక అభివృద్ధి కోసమేనని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో బీసీ సంఘాల నేతలు, బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ నేతలు పాల్గొన్నారు.


బీసీ లెక్చరర్ల రాష్ట్ర సదస్సులో ప్రసంగిస్తున్న ఆర్.కృష్ణయ్య











ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | పున్నారావు: 9985921366